www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
సోమవారం 29, సెప్టెంబర్ 2025 పేజీలు 4

## గ్రూప్ 2 ఫలితాలు విడుదల

- పురుషుల్లో టాపర్ హర్షవర్ధన్.. • మహిళల్లో వినీషారెడ్డి..
- 783 పోస్టులకు గాను 782 మంది ఎంపిక

2







# న్యూయార్క్‌ను మరిపించేలా..

## ఫ్యూచర్ సిటీ నిర్మాణం.. ప్రపంచం అబ్బురపడేలా చేస్తాం

- విదేశాల గురించి ఇంకెన్నాళ్లు మాట్లాడుకుందాం? • పదేళ్లలో ఫార్చ్యూన్ కంపెనీలన్నీ ఫ్యూచర్ సిటీలోనే • రియల్ ఎస్టేట్ కోసమే అంటూ నాపై విమర్శలు • పార్టీల ఉచ్చులో పడి కోర్టులకెళ్లి నష్టపోవద్దు • ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతికి బుల్లెట్ రైలు • ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి శంకుస్థాపన: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–సెప్టెంబర్ 28:

భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచం అబ్బురపడేలా నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. న్యూయార్క్‌ను మరిపించే నగరాన్ని కడతామన్నారు. దుబాయి, న్యూయార్క్, టోక్యో, సింగపూర్ వంటి ప్రాంతాలకు వెళ్లివచ్చి అద్భుతంగా ఉన్నాయంటూ ఇంకెన్నాళ్లు గొప్పగా చెప్పుకొంటామని ప్రశ్నించారు. మన ప్రాంతం గురించి బయటి దేశాలవారు గొప్పగా చెప్పుకొనేలా చేయాలన్నదే తన సంకల్పమని ప్రకటించారు. అందుకే భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించాలని, ప్రపంచమంతా దీనివైపే చూసేలా చేయాలని తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రానున్న పదేళ్లలో ప్రపంచంలో ఉండే ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఈ సిటీలో ఉండాలన్నదే లక్ష్యమని చెప్పారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయానికి, గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్–1 నిర్మాణాలకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఫ్యూచర్ సిటీని గొప్ప నగరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోంది. ఇందుకు ప్రజలందరి మిగతా 2లో..



## మూసీ పునరుజ్జీవానికి సహకరించాలి

- నిర్వాసితులకు శాశ్వత నివాసం కల్పిస్తాం..
- మూసీని చుట్ట చుట్టి సూట్‌కేసులో పెట్టుకుంటానా?
- పేదలకు అన్యాయం జరిగే పని ఏది చేయను : సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–సెప్టెంబర్ 28:

మూసీ నది పునరుజ్జీవం కోసం నగరవాసులు సహకరించాలని, మూసీ పరివాహక ప్రాంతంలో నివాసం కోల్పోతున్న వారందరికీ శాశ్వత నివాసం ఏర్పాటు చేసే బాధ్యత ప్రభుత్వానిదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. "ఎవరినీ నష్టపోనివ్వం.. కష్టపెట్టం. ఇది ప్రజా ప్రభుత్వం.. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం. పేదలకు అండగా నిలబడుతుంది" అని హామీ ఇచ్చారు. నగరంలోని అంబర్‌పేటలో హైడ్రా పునరుద్ధరించిన మిగతా 2లో..



## గిన్నిస్‌బుక్ వరల్డ్ రికార్డే లక్ష్యం..

- నేడు 'మన బతుకమ్మ' వేడుకలు • సరూర్‌నగర్ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి జూపల్లి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–సెప్టెంబర్ 28:

గిన్నిస్ వరల్డ్ రికార్డే లక్ష్యంగా.. 'మన బతుకమ్మ' పేరిట రాష్ట్ర ప్రభుత్వం సోమవారం సరూర్‌నగర్ స్టేడియంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించనుంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ కీర్తిని నలుమూలలు చాటేలా పర్యాటక శాఖ, జీహెచ్ఎంసీ, జిల్లా రెవెన్యూ మిగతా 2లో..



## గ్రూప్ 2 ఫలితాలు విడుదల

- పురుషుల్లో టాపర్ హర్షవర్ధన్..
- మహిళల్లో వినీషారెడ్డి..

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–సెప్టెంబర్ 28:** గ్రూప్–2 తుది ఫలితాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఆదివారం విడుదల చేసింది. మొత్తం 783 పోస్టులు భర్తీ చేయాల్సి ఉండగా.. 782 పోస్టులకు ఎంపికైనవారి జాబితాను వెబ్‌సైట్లో ఉంచింది. విజేతలు కోరిన విధంగా వారికి శాఖలు కేటాయించామని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. పురుషుల్లో హర్షవర్ధన్ టాపర్‌గా నిలవగా.. సచిన్, మనోహర్ రావు, శ్రీరామ్ మధు, ప్రీతం రెడ్డి తర్వాతి స్థానాల్లో ఉన్నారు. మహిళల్లో వినీషారెడ్డి టాపర్‌గా నిలవగా, సుస్మిత, శ్రీదేవి, శ్రీలత, స్నేహ తొలి ఐదు స్థానాలు సాధించారని చైర్మన్ వెల్లడించారు. పురుషుల్లో మొదటి ర్యాంకర్ హర్షవర్ధన్ సచివాలయంలోని సాధారణ పరిపాలన శాఖ (జేఏడీ)లో ఏఎసవో పోస్టును సాధించగా, మిగతా నలుగురూ రిజిస్ట్రేషన్ శాఖలో సబ్ రిజిస్ట్రార్ పోస్టులను ఎంచుకున్నారు. మహిళల్లో నాలుగో ర్యాంకరు శ్రీలత మునిసిపల్ కమిషనర్, మిగతా నలుగురూ రెవెన్యూ శాఖలో నాయబ్ తహసీల్దార్ పోస్టులను ఎంచుకున్నారు. మొత్తం పోస్టుల్లో క్రీడా కోటాలో 7 రిజర్వేషన్లు ఉండగా, అర్హులైనవారు కేవలం ఒక్కరే నియమితులయ్యారు. మిగతా 6 పోస్టులను నోటిఫికేషన్‌లో పేర్కొన్నవిధంగా ప్రతిభ ఆధారంగా ఓసీ విభాగం నుంచి ఎంపిక చేశారు.

## గిన్నిస్‌బుక్ వరల్డ్ రికార్డ్ లక్ష్యంగా..

(మొదటి పేజీ తరువాయి)

యంత్రాంగం సమన్వయంతో విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేస్తోంది. పదివేల మంది మహిళల సమక్షంలో సోమవారం సాయంత్రం నుంచి బతుకమ్మ వేడుకలు ప్రారంభమవనున్నాయి. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై ఆదివారం సాయంత్రం మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులతో సమీక్ష నిర్వహించారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ కోసం నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క తదితర ప్రముఖులు పాల్గొంటారని అధికారులు తెలియజేశారు.

### ఎల్బీ స్టేడియం నుంచి మహిళల సైకిల్ ర్యాలీ

బతుకమ్మ సంబరాల్లో భాగంగా ఎల్‌బీ స్టేడియం నుంచి ఎన్టీఆర్ స్టేడియం వరకు ఏర్పాటు చేసిన బైక్, సైకిల్ ర్యాలీని మంత్రి జూపల్లి జెండా ఊపి ప్రారంభించారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి స్వయంగా సైక్లిస్టులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. హైదరాబాద్‌కు చెందిన విమెన్ బైకర్స్ సంప్రదాయ వస్త్రధారణతో బుల్లెట్ బైకులతో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# న్యూయార్క్‌ను మరిపించేలా..





(మొదటి పేజీ తరువాయి)

సహకారం కావాలి. చిన్న చిన్న సమస్యలేవైనా ఉంటే పరిష్కరించుకుందాం. ప్రభుత్వం ఉదారంగా మిమ్మల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉంది. నేను కూర్చుని మీ సమస్యలను పరిష్కరిస్తాను. రాజకీయ పార్టీల ఉచ్చులో పడి కోర్టులకు వెళ్లి నష్టపోవద్దు. తక్షణమే మీ సమస్యలను పరిష్కరించాలని మా అధికారులను ఆదేశిస్తున్నాను. అందరికీ న్యాయం చేయాలనేదే మా ప్రయత్నం" అని అన్నారు. వచ్చే డిసెంబరులో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయ భవనాన్ని, స్కిల్ యూనివర్సిటీని పూర్తి చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. అప్పుడు నెలకు మూడుసార్లు ఇక్కడికే వచ్చి ఇక్కడి నుంచే కార్యకలాపాలు నిర్వహిస్తామన్నారు. ప్రపంచంలో ఎవరు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు వచ్చినా ఫ్యూచర్ సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ కార్యాలయంలోనే కూర్చుని మాట్లాడతానని, ప్రపంచాన్ని ఇక్కడికే రప్పిస్తానన్నారు. ఫ్యూచర్ సిటీపై కొందరు కావాలనే రాజకీయం చేస్తున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ అంటున్నారని, తనకు ఇక్కడ భూములున్నాయంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. భూములుంటే వాటిని ఎవరైనా లాకర్‌లో పెట్టుకుని తిరుగుతారా? వాటిని దాచిపెడితే దాగేవా? అని ప్రశ్నించారు. అర్థంలేని విమర్శలు చేస్తున్నారని తప్పుబట్టారు. "ఆనాడు కులీ కుతుబ్‌షా హైదరాబాద్ నగరానికి అంకురార్పణ చేశారు. నిజాం కాలంలో సికింద్రాబాద్‌ను అభివృద్ధి చేశారు. ఆ తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన ముందుచూపు ఆలోచన వల్లే నేడు హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, సైబరాబాద్, సిలికాన్ వ్యాలీ, ఔటర్ రింగ్‌రోడ్డు సదుపాయాలు వచ్చాయి" అని సీఎం అన్నారు. ఒక గొప్ప నగరాన్ని నిర్మించడానికి ఉండాల్సిన అర్హతలన్నీ భారత్ ఫ్యూచర్ సిటీకి ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దక్షిణ భారతదేశంలో పోర్టు లేని రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని, ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం గ్రీన్‌ఫీల్డ్ హైవేలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేసుకోబోతున్నామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి వరకు బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని చెప్పారు. సింగరేణి కార్పొరేట్ కార్యాలయ నిర్మాణానికి ఫ్యూచర్ సిటీలో పది ఎకరాలు కేటాయించాలని డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్‌బాబుకు సూచించారు. 2026 డిసెంబరులోగా ఆ కార్యాలయ నిర్మాణం పూర్తిచేసుకునేలా చూడాలన్నారు. మంచి ఆలోచనతో ఈ అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, రాజకీయం చేయొద్దని కోరారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. భవిష్యత్తు అంతా ఫ్యూచర్ సిటీదేనని, ఏఐ టెక్నాలజీతో రూపుదిద్దుకోనున్న ఈ సిటీ ప్రపంచానికే తలమాణికం కాబోతోందని అన్నారు.

## మూసీ పునరుజ్జీవానికి సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

'బతుకమ్మ కుంట'ను ఆదివారం రాత్రి సీఎం రేవంత్‌రెడ్డి నగర ప్రజలకు అంకితం చేశారు. బతుకమ్మకుంటను ప్రారంభించడంతోపాటు పూజలు చేసి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఆడబిడ్డలను మన సంతోషంలో భాగస్వామ్యం చేస్తేనే దసరా, బతుకమ్మ పండుగలకు నిండుదనం ఉంటుందని, ఈ బతుకమ్మ కుంట ప్రారంభోత్సవంలో మహిళలను భాగస్వామ్యం చేయడం సంతోషం కలిగిస్తోందని అన్నారు. తాము హైడ్రాను ఏర్పాటు చేస్తే కొంత మందికి అర్థం కాలేదని, కొందరికి అర్థమె..్క వారి కబ్జాలు భవిష్యత్తులో సాగవని బురద జల్లే ప్రయత్నం చేశారన్నారు. కొవిడ్ తర్వాత పర్యావరణంలో చాలా మార్పులు వచ్చాయని, గంట, రెండు గంటల్లోనే 40 సెంటీమీటర్ల వర్షం కురిసే పరిస్థితులు వాతావరణంలో వచ్చాయని అన్నారు. వాతావరణ కాలుష్యంతో వస్తున్న ఈ మార్పులతో.. ఎక్కడ చూసినా వర్షాలు, ఉపద్రవాలు ముంచు కొస్తున్నాయని తెలిపారు. ఒకప్పుడు నీటి ప్రవాహంతో కళకళలాడుతూ జీవధారగా ఉన్న మూసీనది.. ఇప్పుడు మురికి కూపంగా మారిందన్నారు. అందుకే నగరంలోని చెరువులను విడిపించడం, నాలాలను విస్తరించడం, మూసీ పునరుజ్జీవనం చేయడాన్ని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని కోరారు. భారీ వర్షం కురిస్తే తట్టుకునే స్థితిలో నగరంలో మౌలిక సదుపాయాలు లేవని అన్నారు. భవిష్యత్తులో తట్టుకునే ఏర్పాట్లు చేసుకోవాలని, లేకపోతే జీవితాంతం సంపాదించుకున్నదంతా రాత్రికి రాత్రే నీళ్లలో మునిగిపోతాయని తెలిపారు. తాను చిన్నప్పటి నుంచి పేదరికాన్ని, పేదలను చూశానన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో నివసించే వారి పట్ల తనకు ప్రేమ, అభిమానం ఉన్నాయని, వారిని ఇబ్బంది పెట్టి చేసేదేముందన్నారు. "మూసీని చుట్ట చుట్టి సూట్‌కేసులో పెట్టుకుంటానా? మా ఇంటికి తీసుకెళ్తానా? విదేశాలకు తీసుకెళ్లి దాచుకుంటానా? ఈ ప్రాంతంలో అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉంది.. అనర్థాలు తగ్గించాల్సిన పరిస్థితి ఉంది" అని రేవంత్ వ్యాఖ్యానించారు. అంబర్‌పేట నియోజకవర్గంలో ఐదు కిలోమీటర్ల మేర మూసీనది పరివాకవాక ప్రాంతం ఉందని, బఫర్‌జోన్‌లో ఇల్లు కట్టుకున్న పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టించాలన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రతిపాదనను స్వాగతిస్తున్నాని సీఎం తెలిపారు. వెంటనే సర్వే చేసి అంచనా వేయలని మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్, మునిసిపల్ కమిషనర్‌కు ఆదేశాలిచ్చారు.

### బతుకమ్మకుంట ప్రారంభోత్సవం..

బతుకమ్మ కుంట ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రారంబోత్సవానికి విచ్చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి ఛే నెంబర్ చౌరస్తా వద్ద వందలాది మంది మహిళలు బతుకమ్మలతో స్వాగతం పలికారు. అక్కడి నుంచి బతుకమ్మ కుంట వరకు సీఎం కాలినడకన ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. రాత్రి 7.30గంటల సమయంలో బతుకమ్మ కుంటను ప్రారంభించారు. బతుకమ్మ కుంటకు మాజీ ఎంపీ వి.హనుమంతరావు పేరు పెట్టాలన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సూచన మేరకు ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అంబర్‌పేటలో అన్ని ప్రభుత్వ ఆఫీసులు ఒకేచోట ఉండేలా మినీ సెక్రటేరియట్ లాంటి భవనాన్ని కట్టిస్తామని హామీ ఇచ్చారు. కాగా, 50 వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను హైడ్రా కాపాడిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. వి.హనుమంతరావు మాట్లాడుతూ.. కబ్జాకు గురైన బతుకుమ్మ కుంటను పునరుద్ధరించాలని మూడు దశాబ్దాలుగా పోరాడుతున్నానని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి మద్దతు, హైడ్రా కృషితో తన కల సాకారమైందన్నారు. కాగా, హైడ్రా కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన పాటను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేశారు.







# తుల్జాపూర్ భవాని మాత సేవలో పిఎంఆర్



## మాతృమూర్తి కీర్తిశేషులు బాగమ్మ పేరు మీదుగా అన్నదానం

## అమ్మవారి ఆశీర్వాదం అందరిపై ఉండాలి

## రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి : ఫోకస్ న్యూస్ సెప్టెంబర్. 28

మహారాష్ట్రలోని శ్రీ తుల్జాపూర్ గ్రామం నందు స్వయంబుగా వెలిసిన శ్రీ తుల్జా భవాని దేవి నవరాత్రుల సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులుమామిడి రాజు తన కుటుంబ సభ్యులతో కలిసి తుల్జా అంబాయి అమ్మవారికి ప్రత్యేక అభిషేకము, దీక్ష సంకల్పము, గోందాలము, స్పర్శ దర్శనము, జోగు వంటి కార్యక్రమాలను ఆలయ పురోహితులు పండిత్ రోహిత్ కదం పరమేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ఇక్కడి అమ్మ వారు స్వయంబుశక్తి స్వరూపిణి అని, ప్రజల సంక్షేమం కొరకు, ప్రజల కష్టాలను తీరుస్తూ, కోరిన వారికి కొంగు బంగారమై భక్తుల కోరిన కోరికలు నెరవేరుస్తున్నటు వంటి మహా శక్తి అమ్మవారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. తదుపరి



తన మాతృమూర్తి అయిన కీర్తిశేషులు పులిమామిడి బాగమ్మ జ్ఞాపకార్థం భక్తులందరికి మహా అన్నదాన వితరణ కార్యక్రమాన్ని తన సతీమణి పులిమామిడి మమత, కుమార్తె మాధవి, తనయుడు మనోజ్ మరియు పి. ఎం. ఆర్ యువసేన సభ్యులతో కలిసి నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో తాలెల్మ రాము, రాణి, చంద్రశేఖర్, అఖిల్, పరమేష్, విగ్నేష్, సంజయ్, సోమ శంకర్ మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందికంది ఆలయ కమిటీ నూతన చైర్మెన్ గా పేట శ్రీనివాస్

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి : ఫోకస్ న్యూస్ సెప్టెంబర్. 28

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల్ నంది కంది గ్రామంలో నీ ప్రసిద్ధ ప్రఖ్యాతిగాంచిన చారిత్రక శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందికంది ఆలయ కమిటీ సమావేశం వివిధ కార్యవర్గ సభ్యులతో కలిసి మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నూతన అధ్యక్షుడిగా పేట శ్రీనివాస్ ను సర్వ సభ్యులు ఎన్నుకున్నారు. ఆలయ వైస్ ఛైర్మెన్ గా మన్నె వరప్రసాద్, జనరల్ సెక్రెటరీ గా నాళ్ళపురం బసప్ప, జెంట్స్ సెక్రెటరీలుగా భూముల శ్రీనివాస్ కళాలి చంద్రశేఖర్, కోశాధికారిగా ముదిగొండ రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా తమ్మలి బుచప్ప , యెర్రగోళ్ళ రామకృష్ణ , సలహాదారులుగా నాలాపురం ఈశ్వరప్ప వర్గాల రాజు మంగలి లక్ష్మణ్ గారకుర్తి కాశీనాథ్ ఎన్నికయ్యారు.

# అధైర్య పడొద్దు అండగా ఉంటా

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 28



ఆదివారం పెద్దవంగర కేంద్రంలోని పలు బాధ్యత కుటుంబాలను కలిసి అధైర్య పడొద్దని అన్ని విధాలా అండగా ఉంటామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండల కేంద్రానికి చెందిన అనపురం లక్ష్మీనారాయణ (62) అనారోగ్యంతో మృతి చెందారు. జర్నలిస్ట్ దుర్సోజు రాజశేఖర్ తల్లి స్వరూప (56) ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాలను ఆదివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, సీనియర్ నాయకులు కేతిరెడ్డి సోమ నర్సింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, శ్రీరామ్ సుధీర్, నిమ్మల విజయ శ్రీనివాస్, చిలుక బిక్షపతి, రాంపాక నారాయణ, సతీష్, మహేష్, ప్రదీప్, రాజు, శంకర్, వెంకటనారాయణ తదితరులు ఉన్నారు.



# పోలీస్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

మహబూబాబాద్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 28

ఆదివారం జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ %ఖూా% ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.

ఈ వేడుకలలో హెూంగార్డు ఆఫీసర్స్, అన్ని పోలీస్ స్టేషన్స్ అధికారులు, సిబ్బంది, మహిళా ఉద్యోగులు, అధికారులు వారి కుటుంబసభ్యులతొ ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళా ఉద్యోగులు వివిధ రకాల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ఒకేచోట చేర్చి, బతుకమ్మ పాటలు పాడుతూ, ఆడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా సందడి చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ జ్యోతి ప్రజ్వలన చేసి బతుకమ్మ ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బతుకమ్మ దసరా నవరాత్రుల సందర్భంగా ఉద్యోగులందరికీ బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. బతుకమ్మను అందంగా పేర్చిన వారికీ బహుమతులు అందచేశారు.

ఈ కార్యక్రమంలో డిఎస్పీలు తిరుపతి రావు, కృష్ణ కిషోర్, శ్రీనివాస్,సీఐలు, ఎస్.ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ కాలనీ వాసుల కష్టాలను స్వయంగా పరిశీలించిన శివరాజ్ పాటిల్,,





సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: ఫోకస్ న్యూస్ సెప్టెంబర్. 28

సదశివాపేట పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలో కాలనీవాసులను కలిసి వాళ్ల యోగక్షేమాలు వాళ్ళ సమస్యలు, వాళ్ళ కాలనీలో ఉన్న ఇబ్బందుల గురించి తెలుసుకోవడం జరిగింది. ముఖ్యంగా కాలనీ లో వర్షాల కారణంగా రోడ్లు పడవటం పురపాలక సంఘము చేత సేకరించకపోవటం స్ట్రీట్ లైట్స్ సమస్యలు ఉన్నాయి ఈ సమస్యలను శివరాజ్ పాటిల్ దృష్టికి తీసుకు వచ్చిన కాలనీ వాసులు శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ కాలనీ లో సమస్యలు నా కృషి మేరకు సాధ్యమాయేవరకు నా సొంత నిధులతో చేపిస్తాను అని మాట ఇవ్వడం జరిగింది.. అలాగే కాలనీ వాసులు దసరా పండుగ తరువాత పెద్ద ఎత్తున శివరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో %దీ=ూ% పార్టీ లో చేరుతం అని చెప్పడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శివరాజ్ పాటిల్, వైస్ చైర్మన్ చింతాగోపాల్ , కౌన్సిలర్స్ విద్యాసాగర్ రెడ్డి , వీరేశం , ఇంద్ర మోహన్ గౌడ్ , కోడూరు అంజయ్య, ప్రకాష్ , సత్యనారాయణ , సూర్ రెడ్డి,ప్రవీణ్, కాలనీవాసులు పాల్గొనడం జరిగింది

# భగత్ సింగ్ భారత స్వతంత్ర ఉద్యమంలో గట్టి పునాది

## జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగంపల్లి హుస్సేన్

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 28



మహబూబాబాద్ జిల్లా ఆదివారం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్, ఈరోజు భగత్ సింగ్ జయంతి సందర్భంగా టీం సభ్యులతో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు తో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ మాట్లాడుతూ, భారత స్వతంత్ర ఉద్యమాలలో భగత్ సింగ్ ఆలోచన విధానం వారి పాత్ర ను నేటి యువత పూర్తిగా ఆదర్శంగా తీసుకొని దేశభక్తితో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషనల్ జాయింట్ సెక్రెటరీ బద్దె వీరభద్ర . జిల్లా కమిటీ సభ్యులు పోతుల దిలీప్ తదితరులు పాల్గొన్నారు,

# లంబాడీలు మూల వాసులు



## పాలకులది కుట్రదారులది విభజించు, పాలించు విధానం ఆదివాసీ, గిరిజనులు అంతా ఒక్కటే

**మహబూబాబాద్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 28**

ఆదివారం జిల్లా లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జరిగిన లంబాడీ ఆత్మగౌరవ సభ కి వేలాదిగా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేశారు. ఈ సభకి అధ్యక్షత డాక్టర్ జగదీష్ వహించారు. ఈ సభకి లంబాడి వేషధారణలతో పాటు గిరిజన నృత్యంతో అల్లరించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ముఖ్య నాయకులు, లంబాడి ఆత్మగౌరవ సభ లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ సమితి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే రాష్ట్రంలో లంబాడీలకు ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కొయ్య, గోండ్, లంబాడీ సోదరులను చీల్చి విభజించి పాలించు అనే ధోరణిలో కుట్రలు చేస్తున్నరని మండిపడ్డారు. ఈ సందర్భంగా భూక్యా సంజీవ్ నాయక్, లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ భీమా నాయక్,, దాసరం నాయక్ మాట్లాడుతూ లంబాడీలు ఈరోజు ఎస్టీలుగా గుర్తింపబడలేదు. లంబాడీలు అనేది నిజాం రజాకారుల పాలన నుండి, బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన జాతి, స్వతంత్రం ముందే లంబాడీలకు ఎస్టీలుగా గుర్తింపు. మా జాతి ఆత్మగౌరవాన్ని, మా మనోభావాలను దెబ్బతీసెలా మాట్లాడితే ఏవరి సహించేది లేదు. 19వ శతాబ్దంలో ఆంగ్లేయులు పరిపాలిస్తున్న కాలంలో పొడవుగా భారీ ఆకారంలో ఉండే శరీరాన్ని చూసి లంబాడి అని బిరుదు ఇచ్చారు. ఆ లంబాడీలే ఈరోజు దేశ విభజనలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన, స్వతంత్ర పోరాటంలో పాల్గొని పాలకుల మెప్పు పొందారు. కానీ ఈరోజు ఆదివాసి సహోదరులకు వెనుక నుంచి నడిపించే దుష్టశక్తుల మాటలు విని అన్నదమ్ముల మధ్య వైరం కూడా చూడకుండా, వారి సోలాభం కోసం మమ్ముల్ని ఆగం చేస్తున్నారు అని మండిపడ్డారు. సుప్రీంకోర్టులో ఒక కేసు వేయడానికి ఐదు కోట్ల ఖర్చు అవుతుంది ఆ డబ్బులు వెనుక నుంచి ఎవరు పంపిస్తున్నారో మాకు తెలుసు. కానీ మేము వారి తాటాకు చప్పట్లకు భయపడే వాళ్ళం కాదు.



డాక్టర్ వివేక్ డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వివేక్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ కవిత మాలోత్, ఎమ్మెల్యే లు బానోత్ శంకర్ నాయక్, రాందాస్ నాయక్ లు మాట్లాడుతూ రిజర్వేషన్లు తీసివేయడం సమస్య కాదు. అన్ని జాతులకు సమానం అవకాశాలు కల్పించాలి. వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేయాలి. లంబాడీల ఆత్మగౌరవ సభకు సంపూర్ణ మద్దతు. రిజర్వేషన్లు ఓ ఒక్కరి సొత్తు కాదు. గల్లీ నుండి ఢిల్లీ వరకు మా పూర్తి సంపూర్ణ మద్దతు ఉంటుంది. డాక్టర్ బాబాసాహెబ్ కలలుగన్న సమాజం అందరికీ విద్య,వైద్యం, ఉపాధి సమపాళ్ళలో అందాలి. జాతుల మధ్య వివాదాలు ఉండకూడదు. రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాలి అని అన్నారు.

మానుకోట లంబాడీల ఆత్మగౌరవ సభలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత, సేవాలాల్ సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్, లంబాడిల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ జాదవ్, లంబాడి ఆత్మగౌరవ సభ జేఏసీ కన్వీనర్ బానోత్ జగదీశ్వర్, మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, రాందాస్ నాయక్, డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వివేక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ భీమా నాయక్, సామాజిక ఐక్య చైతన్య వేదిక గుగులోత్ కిషన్ నాయక్, అంగోత్ బిందు, మాలోత్ శ్రీను నాయక్ లంబాడి ఆత్మగౌరవ సభ జేఏసీ నాయకులు దాస్రం, టీఎస్ టీటీఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ ఈరు నాయక్, డిఎస్ఎఫ్ఐ డాక్టర్ వివేక్, బానోత్ కిషన్ నాయక్, రామ్ చందర్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా నాయకులు గుగులోత్ రవి నాయక్, శంకర్ నాయక్, బాదావత్ శంకర్, ఇస్లావతు లచ్చిరాం, భూక్యా రాంజీ, నెహ్రూ నాయక్, నెహ్రూ రాథోడ్, టిడబ్ల్యూజేఏ జిల్లా అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుగులోత్ శ్రీనివాస్, మహేందర్, శ్రీనివాస్, మోహన్ నాయక్, బానోత్ రమ్మన్నా, గుగులోత్ శ్రీరామ్, గాంధీ నాయక్, రమేష్ రాథోడ్, సేవాలాల్ సేన నాయకులు మోతిలాల్, నందులాల్, స్రవంతి, పద్మ, సురేష్, గోర్ సేన హాట్య నాయక్, హరిలాల్, సురేష్ నాయక్, చౌహన్, హరి నాయక్, బయ్యారం మురళి నాయక్, అంగోత్ చందులాల్, అన్ని సంఘాల నాయకులు, బంజారా బిడ్డలు పాల్గొన్నారు.



# ఎన్నికల శిక్షణ వాయిదా వేయాలి

## ఎస్ టీ యూ జిల్లా అధ్యక్షుడు కొరివి సుధాకరా చారి

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 28**

సద్దుల బతుకమ్మ నేపథ్యంలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఎన్నికల శిక్షణ వాయిదా వేయాలని ఎస్ టీ యూ జిల్లా అధ్యక్షుడు కొరివి సుధాకరా చారి కోరారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో విలేకరులతో సుధాకరాచారి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేడు (సోమవారం) సద్దుల బతుకమ్మ నిర్వహించాలని వేద పండితులు నిర్ణయించారని, అదే సమయంలో ప్రభుత్వం ఎన్నికల శిక్షణ మహబూబాబాద్ లో నిర్వహించడం సరికాదన్నారు. మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని సద్దుల బతుకమ్మ రోజు ఎన్నికల శిక్షణ సరికాదన్నారు. మహిళల మనోభావాలను ప్రభుత్వం గౌరవించాలన్నారు. తెలంగాణలో అతిపెద్ద పూల పండుగ బతుకమ్మ వేడుకను రాష్ట్ర ప్రజలు ఎంతో వైభవంగా జరుపుకుంటారని, ఈ సమయంలో ప్రభుత్వం శిక్షణ పేరిట సెలవు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం భావ్యం కాదన్నారు. ప్రభుత్వం సద్దుల బతుకమ్మ విషయంలో నిర్ణయం తీసుకొని ఎన్నికల శిక్షణ నిలుపుదల చేసి ఉద్యోగులకు సెలవు ప్రకటించాలని కోరారు.

# లోకేష్ మెడిసిన్ సీటుకు .. ఆర్థిక సహాయం అందజేత

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 28**

చెర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు లోకేష్ ఇటీవల విడుదలైన నీట్ ఫలితాలలో ఉత్తమ ర్యాంక్ సాధించి ప్రభుత్వ మెడికల్ కళాశాల మంచిర్యాలలో అడ్మిషన్ పొందడంతో ఆదివారం విద్యార్థి తన పేరెంట్స్ తో కలిసి తాను 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుకున్న లిటిల్ ఫ్లవర్ పాఠశాలకు వెళ్ళి యాజమాన్యాన్ని ఉపాధ్యాయులను కలిసి కృతజ్ఞ తలు తెలిపి వారి ఆశీర్వాదాన్ని తీసుకున్నాడు. కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి లోకేష్ ను అభినందించి శాలువాతో సత్కరించి, ఉన్నత విద్యాభ్యాసం కోసం ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి కూడా పట్టణ ప్రాంతాల్లో చదివిన విద్యార్థుల కంటే ఉత్తమ విద్యార్థులను తయారు చెయ్యడమే మా లక్ష్యమని, ఈ సారి ముగ్గురు విద్యార్థులు మా పాఠశాల నుండి మెడిసిన్ సాధించారని అన్నారు. మా పాఠశాల నుండి ఉన్నత విద్యాభ్యాసానికి వెళ్ళే పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం అందిస్తామని అన్నారు. ఉత్తమ ఫలితాలు సా ధించిన విద్యార్థులను ప్ర తి సంవత్సరం పాఠశాలలో జరిగే కా ర్యక్రమాలకు ఆహ్వానించి




వారి ద్వారా ఇప్పుడు చదువుతున్న విద్యార్థులకు ప్రేరణ కలగ జేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నాగిరెడ్డి, సంపత్ కుమార్, ప్రిన్సిపాల్ నాగేశ్వర్ రావు, ఉపాధ్యాయులు ఓంప్రకాష్, మురళీకృష్ణ, భాస్కర్, సూర్య, విద్యార్థి తండ్రి యాకన్న, గ్రామస్థులు మహేందర్, నాగయ్య పాల్గొన్నారు.